మిట్టూరులో ఘనంగా మాతమ్మ తిరునాళ్ళు

సారె సమర్పించిన పులివర్తి నాని దంపతులు

విశాలాంధ్ర- రామచంద్రాపురం: కమ్మకండ్రిగ పంచాయతీ మిట్టూరు ఏఏ దబ్ల్యులో జరుగుతున్న మాతమ్మ తిరునాళ్ళు లో తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, సుధారెడ్డి దంపతులు అమ్మవారికి సారెను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కమ్మకండ్రిగ పంచాయతీ లోని మిట్టూరు ఏ ఏ దబ్ల్యు లో ఉన్న మాతమ్మ అమ్మవారికి గతవారం రోజులుగా గ్రామస్తులు వైభవంగా మాతమ్మ తిరునాళ్ళు నిర్వహిస్తున్నారు. చివరి రోజైన ఆదివారం చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని దంపతులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో సారెను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన పులివర్తి నాని దంపతులకు గ్రామస్తులు మేళతాళాలు, మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు తో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పులివర్తి నాని వెంట మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్డ్ 2023 ఫలితాలలో నారాయణ ప్రభంజనం

విశాలాంధ్ర - తిరుపతి : జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో తమ విద్యార్థులు టాప్ ర్యాంకులతో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని డీజీఎం కొండలరావు తెలిపారు. ఓపెన్ కేటగిరి విభాగంలో బాబు సుజన్ రెడ్డి 34, మిఖిల్ 71, శశాంక్‌రెడ్డి 90, కృతి 698, భువన చంద్ర 801, వింధ్య 1007, ప్రేమ చంద్రా రెడ్డి 1331, జస్విన్ రెడ్డి 1376, వెంకట ప్రణతి 1404, మనోజ్ కుమార్ 1722, తనుష్ కుమార్ రెడ్డి 1947, ప్రియ 2260 వంటి ర్యాంకులతో మొత్తం మీద మొదటి వందలో మూడు, మొదటి వెయ్యిలో ఐదు, ఐదు వేలలోపు 16, పది వేలలోపు 26 ర్యాంకులు ఓపెన్ కేటగిరీ లోనే సాధించి రికార్డు సృష్టించారని తెలిపారు.మొత్తం మీద దాదాపు 40కి పైగాహా ఐఐటి, వందకు పైగా నీట్ మరియు ఐఐటి సీట్లు సాధించగలిగే అవకాశముందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను కోర్ డీన్ శ్రీనివాసరావు,ప్రిన్సిపల్ సురేష్,అధ్యాపకులు విజయ్ కుమార్,సందీప్,శ్రీనివాస్,చిట్టిబాబు,దుర్గా ప్రసాద్ లకు అభినందించారు.

టాలీ సొల్యూషన్స్ టాలీ ప్రైమ్ 3.0 విడుదల

విశాలాంధ్ర - తిరుపతి : దేశంలోని ప్రముఖ వ్యాపార నిర్వాహణ సాఫ్ట్వేర్ టాలీ సొల్యూషన్స్ టాలీ ప్రైమ్ 3.0 ను విడుదల చేసింది. ఇది పూర్తిగా పునరుద్దరించబడిన జీఎస్టి సొల్యూషన్, రిపోర్టింగ్ సామర్థ్యంలో గణనీయమైన మెరుగుదల, వ్యాపారులు బాకీ ఉన్న బకాయిలను వేగంగా వసూలు చేయడంలో సహాయపడే మెరుగైన సామర్థ్యం ఉందని టాలీ సొల్యూషన్స్ ఎండీ తేజస్ గోయెంకా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 సంవత్సరాల క్రితం జీఎస్టి ప్రయాణం ప్రారంభమైనప్పటి నుంచి సమ్మతి వ్యవస్థను సులభతరం చేయడానికి, కఠినతరం చేయడానికి ప్రభుత్వం చేసిన అనేక మార్పులను తాము చూశామన్నారు. ఈ స్థిరమైన మార్పును దృష్టిలో ఉంచుకుని, వ్యాపారాలు విశ్వాసంతో ముందుకు వెళ్లేలా చేయడానికి జీఎస్టి అనుభవాన్ని పూర్తిగా పునరుద్ధరించామన్నారు. తమ రిపోర్టింగ్ సిస్టమ్ను పరిగణలోకి తీసుకుని శోధన ఉపయోగించేందుకు, సామర్థ్యాలను సేవ్ చేయడానికి సులభమైన, అపరిమిత అనుకూల నివేదికలను సృష్టించిగల సామర్థ్యాన్ని పరిచయం చేశామన్నారు. టాలీ ప్రైమ్ 3.0 వినియోగదారులు ఒకే టాలీ కంపెనీలో బహుల జీఎస్టిఐఎన్ డేటాను నిర్వహించగలుగుతారని, ఇది వ్యాపార డేటాను సులభంగా, సమర్థతతో ఒకే కంపెనీ వినియోగించి, తమ వ్యాపార డేటాను కేంద్రీయంగా నిర్వహించేందుకు వినియోగదారులకు అద్భుతమైన సౌలభ్యాన్ని అందిస్తుందన్నారు. నూతన ఆవిష్కరణ జీఎస్టి రిటర్న్లను, జీఎస్ టిఆర్ 1, 2ఏ, 3బిలను మరింత సౌకర్యవంతమైన పద్ధతిలో పునరుద్దరించేటప్పుడు ట్రయల్ బ్లేజింగ్ వేగాన్ని నిర్ధారిస్తుందన్నారు. ఇది డిజిటల్ చెల్లింపు అభ్యర్ధన పీచర్ను అందిస్తుందని తెలిపారు. వ్యాపారులు ఇన్వాయిస్లు, ఇతర నివేదికల్లో చెల్లింపు లింక్లు, క్యూఆర్ కోడ్లను రూపొందించవచ్చన్నారు. టిఎస్ఎస్ సబ్స్క్రిప్షన్ ఉన్న వినియోగదారులకు కొత్త వెర్షన్ ఉచితంగా అందిస్తామని తెలిపారు.

దూకుడు పెంచాలి-అలసత్వం వీడాలి

ప్రణాళికతో పనిచేయాలి:పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి : ఎన్నికలకు ఎక్కువ సమయం లేదని ఇకపై పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు మరింత దూకుడు పెంచాలని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రామచంద్రాపురం మండలం, పి.వి.పురం పంచాయితీలో తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివర్తి సుధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 9 నెలల కాలం పార్టీకి అత్యంత కీలకమని, అలసత్వం వీడి పక్కా ప్రణాళికతో పని చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా పరిశీలన, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, నాయకుల పనితీరుపై ప్రధానంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలపై ఆయా నాయకులకు దిశానిర్దేశం చేశారు.నాలుగేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేదని, ప్రజల సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసిన అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

22న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జూన్ 22వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. శ్రీవార్లి సాక్షాత్కార వైభవోత్సవాలు జూన్ 24 నుండి 26వ తేదీ వరకు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ ఉత్సవానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 6 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

జేఈఈ అడ్వాన్స్డ్‌లో శ్రీకాళహస్తి విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఐఐటీ గౌహతి వారు ఆదివారం విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్ డ్ ఫలితాల్లో శ్రీకాళహస్తి విద్యార్థి మాండవీపురం జశ్విన్ రెడ్డి విశేష ప్రతిభ కనబరిచాడు. జాతీయ స్థాయిలో 1,376వ ర్యాంకు సాధించాడు. కేటగిరిలో 124వ స్థానంలో ఇతడు నిలిచాడు. జశ్విన్ రెడ్డి శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామనగర్ కాలనీకి చెందిన జయభారత్ రెడ్డి, సురేఖ దంపతుల కుమారుడు. ఫలితాల విడుదల అనంతరం జశ్విన్ రెడ్డి మాట్లాడుతూ ఐఐటి మద్రాసులో కంప్యూటర్ సైన్స్ లేదా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదవాలని ఉందన్నాడు. జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిన జశ్విన్ రెడ్డిని పలువురు అభినందించారు. కాగా ఇటీవల విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో జశ్విన్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో 225 ర్యాంకు సాధించిన సంగతి తెలిసిందే.

ఆటలో ఒకరు గెలవాలంటే మిగిలిన పోటీదారులందరిని ఓడించాలి :ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి జిల్లా పోలీస్ మరియు జర్నలిస్ట్ 11 సూపర్ కింగ్స్ టీమ్‌ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆదివారం తారకరామా స్టేడియంలో ఉల్లాసంగా సాగింది. తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి టాస్ వేసి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు.20 క్రికెట్ లిగ్ 2023 క్రికెట్ మ్యాచ్ లకు దీటుగా పోలీస్ స్ట్రైకర్స్ జర్నలిస్ట్-11 సూపర్ కింగ్స్ టీమ్‌ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా ఎస్పీ పి పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. పాల్గొని కొంతసేపు పోలీస్ మీడియా మిత్రులతో క్రికెట్ ఆడి మనమందరం ఒక్కటే అనే స్నేహభావాన్ని చూపారు.టాస్ గెలిచి మొదటగా బ్యాటింగ్ చేసిన పోలీసు జట్టు నిర్ణీత 20 ఓవర్లకు 207/4 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన మీడియా జట్టు 5వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేయడంతో పోలీస్ స్ట్రైకర్ జట్టు 58 పరుగులతో విజయం సాధించింది. పోలీస్ జట్టు తరపున సి. మధు అత్యధికంగా 57 పరుగులు చేశాడు.ఇరు జట్లు పోటా పోటీగా తలపడటంతో మ్యాచ్ ఆసక్తిని రేకెత్తించింది. దీంతో పోలీస్ విజయం సాధించారు.ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం లుగుతుంది నిత్యం పని ఒత్తిడిలో ఉండే పోలీసులు మరియు జర్నలిస్టులు కొంతసేపు ఆహ్లాదకరంగా ఈ విధంగా క్రికెట్ మ్యాచ్‌లను జరపడం చేయడం ద్వారా ప్రతి ఒక్కరికి ఆటవిడుపుతోపాటు మంచి టీం స్పిరిట్ వస్తుందన్నారు. ఆటలో ఒకరు గెలవాలంటే మిగిలిన పోటీదారులందరిని ఓడించాలి. అదే జీవితంలొ గెలవాలంటే మన తోటి వారందరినీ ప్రేమించాలి ఇది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. క్రమశిక్షణకు మారుపేరు పోలీస్ విధులయందు కష్టమైనా ఇష్టంగా భావించి ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని అన్నారు. సాధారణంగా పోలీస్ మీడియా జీవితంలో వారి వారి దినచర్యలో భాగంగా పనులతో చాలా బిజీగా ఉంటారు క్రీడలు కోసమని సమయాన్ని కేటాయించి ఈలా పాల్గొనడం ఆనందింపదగ్గ విషయం ఇదే తేడా క్రీడా స్ఫూర్తిని ప్రత్యేక విషయంలో కూడా చూపిస్తూ వారి వారి విధులు యందు ఉత్తమమైన సేవలను అందించాలని అలాగే ఈరోజు పాల్గొన్న పోలీసులు మరియు మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐపిఎస్. అన్నారుఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు , కులశేఖర్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ పాల్గొని అనంతరం క్రికెట్ మ్యాచ్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడా సభ్యులకు.ప్రోత్సాహ బహుమతులను అందజేశారు.

జగనన్నా... బ్యాగులు ఏవీ..?

వారం రోజులు దాటినా ఇంకా పది మండలాలకు కొరత

విశాలాంధ్ర-తొట్టంబేడు: వేసవి సెలవులు అనంతరం ప్రభుత్వ పాఠశాలలు ఈ నెల 12వ తేదీ పున: ప్రారంభించిన సంగతి తెలిసిందే. పాఠశాలలు తెరచి వారం రోజులు దాటుతున్నప్పటికీ తిరుపతి జిల్లాలో ఇంకా పది మండలాలకు జగనన్న విద్యా కానుక బ్యాగులు అందలేదు. పాఠశాల పున: ప్రారంభం రోజునే విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలో భాగంగా బ్యాగులు, పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు, షూలు, సాక్స్ లు. యూనిఫాం, బెల్ట్ అందచేస్తామని ప్రభుత్వం ముందుగానే ప్రకటించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా స్వయంగా ఎన్నో సార్లు ఈ విషయం చెప్పారు. అయితే క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే ముఖ్యమంత్రి జగన్ చెప్పిన మాటలు అన్నీ అబద్ధమేనని రుజువవుతోంది. తిరుపతి జిల్లాలో తిరుపతి అర్బన్, బుచ్చినాయుడు కండ్రిగ, చిన్నగొట్టిగల్లు, చిట్టమూరు, దొరవారి సత్రం, నారాయణవనం, పాకాల, వడమాలపేట, యర్రావారిపాళెం మండలాలకు ఇంకా ఒక బ్యాగు కూడా చేరలేదు. బ్యాగులు అందక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక చాలా మండలాల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయలేదు. ప్రభుత్వం సకాలంలో సరఫరా చేయక పోవడంతో పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు అందలేదని తెలుస్తోంది. పాఠ్య పుస్తకాలు లేక పోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు నామమాత్రంగా బడికి వచ్చి వెళుతున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగులు వెంటనే పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

రాయలసీమ వివక్షపై "ఛలో ఢిల్లీ" కార్యక్రమం: నవీన్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి: ఆదివారం కడపలో జరిగిన రాయలసీమ విస్తృత సాయి సమావేశానికి హాజరైన రాయలసీమలోని నాలుగు జిల్లాల ప్రతినిధులు రాయలసీమ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడిన స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి ఇతర స్టీరింగ్ కమిటీ సభ్యులు.రాయలసీమకు జరుగుతున్న అన్యాయం పై జూలై లో ఛలో ఢిల్లీ కార్యక్రమం.రాయలసీమ అనాధిగా వివక్షకు గురువుతూనే ఉంది..అప్పటి పాలకుల నుంచి ఇప్పటి పాలకుల వరకూ ఏ ఒక్కరూ రాయలసీమను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై ఢిల్లీలోనే పోరుబాట పడదామన్నారు. జూలైలో ఛలో ఢిల్లీ కార్యక్రమం ప్రత్యేక రాయలసీమ కోసం ఇప్పటికే 3.5 లక్షల మంది సంతకాల సేకరణ జరిగిందన్నారు. రేపటి నుంచి మలి విడత సంతకాల సేకరణ ప్రారంభిస్తున్నామన్నారు. రాయలసీమ భవిష్యత్తు అంధకారమయ్యే ప్రమాదముంది! ప్రత్యేక రాయలసీమ కోసం అనువుగా ఉన్న అన్ని అవకాశాలనూ సద్వినియోగం చేసుకుంటామన్నారు. 1951లో కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రాయలసీమలో కరువు ఉండేదే కాదన్నారు. 1956లో కర్నూలు రాజధానిని పోగొట్టుకుని రాయలసీమ మరోసారి దెబ్బతిందన్నారు. రాయలసీమ నడిగడ్డ హెూస్పేటను వదులుకున్నామన్నారు. రాయలసీమకు దెబ్బమీద దెబ్బలు పడుతూనే ఉన్నాయి. సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణం చేపట్టమని తద్వారా 60 టీఎంసీల నీరు నిల్వ చేస్తే రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు అంది సస్యశ్యామలం అవుతుందన్నారు. ప్రభుత్వం మాత్రం తీగెల వంతెన కడుతుందట దాని వల్ల రాయలసీమ దరిద్రం పోతుందా అని ఎద్దేవా చేశారు. అప్పర్ భద్ర" ప్రాజెక్టు నిర్మాణం వల్ల మూడు రాష్ట్రాల్లోని 8 జిల్లాలు పూర్తిగా నష్టపోతాయన్నారు. అప్పర్ భద్రకు వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతోందన్నారు. కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి అప్పర్ భద్రను ఆపితే పులివెందులకు కూడా నీళ్లివ్వొచ్చునన్నారు. సర్వారాయసాగర్ ప్రాజెక్టును బూచిగా చూపి సీఎం కుటుంబం తమ వ్యాపార అవసరాలకు మాత్రమే అందులోని నీటిని వాడుకుంటోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కర్ణాటకలో అక్రమ ప్రాజెక్టులు కడుతున్నా సీమ ప్రజా ప్రతినిధులు తేలు కుట్టిన దొంగల్లా ఉన్నారన్నారు. దీని వల్ల నష్టపోయేది ముందుగా రాయలసీమ ప్రాంతమే నన్నారు. హెూస్పేట డ్యాంలో నీటి స్మగ్లింగ్ జరుగుతోందన్నారు. 69 జీఓను రద్దు చేయమని మేం డిమాండ్ చేశారు. శ్రీశైలంలో 854 అడుగుల నీటి మట్టాన్ని పెట్టాలని అడుగుతున్నా ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్నారు.రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు, అలగనూరు రిజర్వాయర్, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గేట్లు పాడై ఏళ్లు గడుస్తున్నా పూర్తి చేయడానికి చర్యలు శూన్యం అన్నారు. రాయలసీమను నాశనం చేసింది చేస్తోందీ సినిమావాళ్లేనని ఆరోపించారు. రాయలసీమపై లేనిపోనివి చూపించి రక్త పాతమంటూ ప్రచారాలు ఊదరగొట్టి రాయలసీమకు పెట్టుబడులు రాకుండా చేస్తోంది వాళ్లేనన్నారు. రాయలసీమ ఖనిజాలకు ఆలవాలం వర్షానికే వజ్రాలను అందించే గొప్ప పుణ్యనేల రాయలసీమను సమస్యల సుడిగుండం నుంచి గట్టెక్కించేందుకే ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టామన్నారు. చిల్లర దేవుళ్లను మొక్కే ఓపిక లేదు ఇక పై రాయలసీమ వాణిని దేశ రాజధాని ఢిల్లీ వీధుల్లో వినిపిస్తాంమన్నారు.

జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ

నేర నివారణే ధ్యేయంగా పటిష్టంగా అమలు అవుతున్న విజిబుల్ పోసింగ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : విజిబుల్ పోలీసింగ్ ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వంతో పోలీస్ అధికారులు అమలు చేస్తున్నారు. స్పెషల్ పార్టీ సిబ్బంది కాలినడకన పెట్రోలింగ్ చేస్తూ అనుమానితులను ఆరా తీసి విచారిస్తూ గ్రామసభలు నిర్వహిస్తూ నేర నియంత్రణ నివారణలో పూర్తి బాధ్యతలను జిల్లా పోలీసులు నిర్వర్తిస్తున్నారు. జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి తిరుపతి జిల్లా ఒక మహా పుణ్యక్షేత్రాల ప్రాంతము అయినందువలన ప్రతిరోజు యాత్రికులు భక్తులు, ప్రముఖ వ్యక్తులు అశేషంగా వచ్చి వెళుతుంటారు. కావున జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ నివారణ ఒక పెను సవాలు అన్న విషయము మనందరికీ తెలిసినదే. అయినా కూడా జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఎంతో ఉత్సాహంగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నారు. నేర నియంత్రణ కంటే నివారణే ఉత్తమ మార్గమని గ్రహించిన జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది విజిబుల్ పోసింగ్ ప్రక్రియను సమర్థవంతంగా అత్యంత ఖచ్చితత్వంతో అమలు చేసి ప్రజలలో ఒకరిగా మమేకమై ప్రజల ద్వారా ముందస్తు సమాచార వ్యవస్థను పటిష్ట పరచుకుని నేర నివారణ చేయాలని ఇది వరకే జిల్లా ఎస్పీ జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐపిఎస్. ఆదేశాల మేరకు గత పది రోజులుగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది తమ తమ పరిధిలో విజిబుల్ పోసింగ్ మరియు గ్రామ/పట్టణాల్లో అవగాహన ప్రక్రియను శక్తి వంచన లేకుండా అమలు చేసి, మంచి ఫలితాలను సాధించడం ఒక శుభ పరిణామం అనీ, ఇదే ఉత్సాహంతో ఎస్పీ ఆదేశాలను క్రమం తప్పకుండా పాటించి, ఆయన అభీష్టం మేరకు నేర నివారణ చేసి రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే తిరుపతి జిల్లాను ఉత్తమ పోలీస్ సింగ్ వ్యవస్థ కలిగిన జిల్లాగా తీర్చిదిద్దుటకు మా యొక్క బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామని విజిబుల్ పోసింగ్ ప్రక్రియలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది పునరుద్ఘాటించారు.

అమర్ నాథ్ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి: డా. హెలెన్

విశాలాంధ్ర- సత్యవేడు: బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలవారిపాలెంలో 10వ తరగతి విద్యార్థి అమర్నాథ్ ను అత్యంత కిరాతకంగా హత్య చే సిన వైసీపీ కార్యకర్త వెంకటేశ్వర రెడ్డితో పాటు నిందితులందరిని కఠినంగా శిక్షించాలని సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డా. హెలెన్ డిమాండ్ చేశారు. అమర్నాథ్ కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతూ సత్యవేడులో స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఆదివారం సాయంత్రం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో శాంతియుతంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా హెలెన్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనలో రోజు రోజుకు రాష్ట్రంలో శాంతి భద్ర తలు లోపిస్తున్నాయని, 14 ఏళ్ళ కుర్రాడిపై ఇంత కక్ష పెంచుకుని అమానుషంగా చంపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎక్కడ చూసినా హత్యలు అరాచకాలు పెరిగిపోయాయని కులాల మధ్య చిచ్చుపెడుతూ ఇలాంటి సం ఘటనలు జరగటానికి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. రాష్ట్రం లో అనేక అఘాయిత్యాలు జరుగుతున్నప్పటికి ప్రభుత్వం పట్టించు కోకపోవటం, ప్రశ్నించినవారిపై కేసులు నమోదు చేయటం దారు ణమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీ సుకొని బాధిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు.అదేవిధంగా సూళ్లూరుపేటలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాని, టీడీపీ కార్యకర్త వెంకీ యాదవ్ ను వైసిపి కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. ప్రస్తుతం వెంకీ యాదవ్ కోమాలో ఉన్నాడని తెలిపారు. వెంకీ యాదవ్ పై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు పరమశివం,ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి: డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందనను సద్వినియోగం చేసుకోండని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఆదివారం ప్రకటనలో తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జూన్ 19వ తేది సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాధులు ఇచ్చేవారికి కోసం ఉదయం 10:30 నుండి "స్పందన" కార్యక్రమం జరుగుతుందన్నారు. 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ తెలిపారు.

శ్రీకాళహస్తి రెండవ ఎంఈవోగా అంబటి బాలయ్య

తొట్టంబేడుకు భాస్కర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి రెండవ మండల విద్యాశాఖాధి కారిగా అంబటి బాలయ్యను నియమించారు. ఈయన ప్రస్తుతం శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. రెండవ ఎంఈవోగా సోమవారం బాధ్యతలు తీసుకోనున్నారు. కాగా తొట్టంబేడు రెండవ మండల విద్యాశాఖాధి కారిగా డి.భాస్కర్ ను నియమించారు. ప్రస్తుతం ఈయన రైల్వే కోడూరు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈయన కూడా సోమవారం బాధ్యతలు తీసుకోనున్నారు.

సచివాలయ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి రోజా సోదరులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: వడమాల పేట మండలంలోని సచివాలయం కార్యకర్తలు ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల మరియు యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు ఆర్కే రోజా సోదరుడు వై రాంప్రసాద్ రెడ్డి ఆదివారం వడమాలపేట మండలం తట్నేరి బొంబాయి ఆశ్రమం నందు టిసి అగ్రహారం సచివాలయ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి సోదరుడు మాట్లాడుతూ.మిమ్మల్ని అనుసరించిన ఒక అన్నగా ఒక మాట చెప్పదలుచుకున్న ప్రతి కార్యకర్త కి పార్టీ ద్వారా తాను అనుకున్న అనుకూలతలు తనకు జరగలేదు అని ఒక అభిప్రాయం ఉండవచ్చు కానీ అది తాత్కాలికం.. మన నాయకుడు ఏ రోజు కూడా కార్యకర్తలను మర్చిపోడు మనమందరం ఐదేళ్ల పరిపాలన గురించి ఆలోచించి మనల్ని పట్టించుకోలేదు అనే బాధలో ఉన్నాం కానీ ఆయన దృష్టి 30 ఏళ్ల పరిపాలన. కాబట్టి మొదట ప్రజలు బాగుపడాలి ఆయన నమ్ముకున్న మనమందరం ఆయనతోనే ఉందాం ఆయన ఎప్పటికీ మన వాడే ఆయన ఒక్కరోజు కార్యకర్తల గురించి ఆలోచిస్తే మన భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందో 2024 తర్వాత ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోవాలి తనను నమ్మిన వారిని అత్యున్నత స్థాయి నుంచిఅట్టడుగు స్థాయి వరకు ఏ ఒక్కరిని కూడా జగన్మోహన్ రెడ్డి విస్మరించడు విస్మరించ జాలడు మనమందరం ఒక కంకణం కట్టుకుందాం జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేద్దాం మన ప్రియతమ నేత మన ఎమ్మెల్యే ఈరోజు అమ్మ తిరిగి గెలిపించుకొని ఈ నగరి నియోజకవర్గంలో చరిత్ర సృష్టిద్దాం.. చేయి చేయి కలుపుదాం ఎదుటి వైశ్యమ్యాలని ఎదుర్కొందాం విజయతీరాలను అందుకుందాం ఈ కార్యక్రమంలో వడమాల పేట వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో ఉదయాన్నే విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు టౌన్ లో ఆర్.ఎస్.రోడ్డులో ఎఎస్ఆర్ సినిమా థియేటర్ సమీపంలో, చిట్వేల్ రోడ్డులోని గర్ల్స్ హైస్కూల్ ఎదురుగా పరిసర ప్రాంతాలలో ,హైలెవల్ బ్రిడ్జి వద్ద,ఓంటెల సిద్దయ్య కాంప్లెక్స్ సమీపంలో, మామిడి కాయల యార్డు సమీపంలో తదితర ప్రాంతాలలో ఉదయం 5 గంటలకే మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. తెల్లారిందా లేదా అనేది సమస్య కాదు మందేశామా లేదా అన్నదే ముఖ్యం అని రైల్వేకోడూరు మందుబాబులు చిందులేస్తున్నారు. రోజంతా పనిచేసుకొని సాయంత్రానికి వచ్చే డబ్బుతో ఇంటికి వెళ్ళకుండా మద్యానికి తగలేసే బడుగు జీవులను మనం నిత్యం చూస్తూనే ఉన్నాం, ఇటువంటి వారితో వారి కుటుంబాలు పడుతున్న అవస్థలను మనం గమనిస్తూనే ఉన్నాం, అటువంటి వారు ఉదయాన్నే నిద్రలేని పని వెతుకుకొని మళ్ళీ రోజూ సంపాదనలో పడిపోయి ఎలాగోలా మళ్ళీ ఇండ్లకు దగ్గరవుతుంటే కోడూరులో మాత్రం మద్యం బెల్ట్ షాపుల వలన బడుగు జీవుల సంసారాలు బజారున పడుతున్నాయి. దానికి కారణం ప్రభుత్వ విధానాలో లేకపోతే ఎక్సైజ్ శాఖకు అందే మామూళ్లో అర్థం కావడం లేదు. ఇక్కడ అందరూ హీరోలే ఎవరిని అడిగినా మాకు రాజకీయ నాయకులు తెలుసు, పై అధికారులు తెలుసు అంటూ మాటల చాటున ఏం చేసిన కనిపించదునుకుంటున్నారు.అని ధైర్యంగా ఉదయాన్ని మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు.అధిక ధరలకు మద్యం విక్రయించి మందుబాబులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఉదయం మద్యం షాపులు తెరవకముందు ఒకరేటు, రాత్రి మద్యం షాపులు మూసివేసిన తరువాత ఒక రేటు నిర్ణయించి బెల్ట్ షాపు నిర్వాహకులు మద్యం బాబులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో, కౌంటింగ్ సమయంలో, ఆగస్టు 15న, అక్టోబర్ 2న తదితర ప్రభుత్వ సెలవు దినాలలో కూడ బెల్ట్ షాపులు ద్వారా మద్యం అమ్మకాలు దొడ్డిదారిన విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తుంటారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ నిబంధనలు జాంతానై అందిన కాడికి కళ్ళు మూసుకుని జేబులు నింపేయ్ అంతే వాళ్ళు చేసేసుకుంటారు. తెల్లారక ముందే బెల్ట్ షాపులు తెరుచుకుంటే ఎవరికి ఏం నష్టం మామూళ్ళు ఇచ్చుకో మద్యం అమ్ముకో ఇది రైల్వేకోడూరు లోని అధికారుల పరిస్థితి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మద్యం అమ్మకాలను ప్రభుత్వం పరిధిలోకి తీసుకువచ్చారు.ఆ విభాగంపై కొన్ని నియమ నిబంధనలను చేశారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మద్యం అమ్మకాలు సాగించాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆ సమయంలో జరిగిన మద్యం అమ్మకాల వివరాలను ఏ రోజుకు ఆరోజు సిబ్బంది ద్వారా జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం చేరవేస్తున్నారు. అయితే ఎలా వీలవుతుందో ఏమో తెలియదు గానీ కోడూరులో మాత్రం తెల్లవారుజామున 5 గంటల నుంచి బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ టైంలో ఆకలైన వారికి అన్నం దొరకదేమో కానీ మద్యం బాబులకు మాత్రం అత్యంత ప్రియమైన మద్యం దొరుకుతుండడంతో అక్కడ వాతావరణమే వేరుగా మారిపోతున్నది. కోడి కూతతో మొదలయ్యే మద్యం విక్రయాలు అర్థరాత్రి వరకు జరుగుతుంటాయని విమర్శలు వినపడుతున్నాయి. మా జీవితాలను నాశనం చేయడానికి ఉదయాన్నే మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాగుబోతులతో తమ సంసారాలు గుల్లయిపోతున్నాయంటూ మహిళలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఎక్సైజ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఉదయాన్నే బెల్ట్ షాపులు ద్వారా మద్యం విక్రయాలు జరుగుతుంటే అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ విజిలెన్స్ అధికారులు రైల్వేకోడూరు పై ప్రత్యేకంగా ఉంచి మద్యం బెల్ట్ షాపుల పైన కఠిన చర్యలు తీసుకొని కార్మికుల కుటుంబాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

మామిడికి మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం

- నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మురళీమోహన్

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: మామిడి రైతులకు మద్దతు ధరను కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నట్లు పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మురళీమోహన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బంగారుపాళ్యంలో టిడిపి నాయకులు రైతులతో కలిసి మామిడి కి మద్దతు ధర కల్పించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా మామిడి పై ఆధారపడే రైతులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. గుజ్జు పరిశ్రమలు సిండికేట్ గా మారి రైతులను నడ్డి విరుస్తున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ తోతాపురికి 15 రూపాయలు ధరలు ఇవ్వాల్సిందిగా ఆదేశించినను ఎక్కడ అమలు చేయడం లేదన్నారు .మామిడికి మద్దతు ధరను ప్రకటించని పక్షంలో పదివేల మంది రైతులతో కలసి మార్కెట్ యార్డ్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి కోదండ యాదవ్, మండల టిడిపి అధ్యక్షుడు ఎన్ పి జయ ప్రకాష్, యాదమరి అధ్యక్షుడు మురార్జీ, తవణంపల్లి అధ్యక్షుడు దిలీప్, ఐరాల అధ్యక్షుడు గిరిధర్ బాబు, పూతలపట్టు అధ్యక్షుడు దొరబాబు చౌదరి, నాయకులు వెంకటేశ్వర చౌదరి, వల్లేరు అమర్నాథ్ నాయుడు మహిళా నాయకురాలు రాధిక, దేవయాని, కుమారి తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాలెం ఎంఈఓ-2గా రమేష్ బాబు

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: మండల విద్యాశాఖ అధికారి 2 గా రమేష్ బాబు నియమితులయ్యారు ఈ మేరకు ఆదివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆయన తన బాధ్యతలు చేపట్టారు. మండలంలోని బోడబండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆయన పదోన్నతి పై ఎంఈఓ 2 గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

జేఈఈ అడ్వాన్స్ లో మెరిసిన పలమనేరు ఆణిముత్యం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు నియోజకవర్గం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షల ఫలితాలలో పలమనేరు అబ్బాయి బి. శశాంక్ ఆల్ ఇండియా సెకండ్ ర్యాంక్ సాధించారు. వివరాల్లోకి వెళితేసామాజిక కార్యకర్త, బిల్డర్, గణేష్ యాదవ్ పేరు తెలియని వారు ఉండరు. గణేష్ యాదవ్ సునీత అబ్బాయి, బి శశాంక్ జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో దేశవ్యాప్త రెండవ ర్యాంకును సాధించారు. చదువులో ఎప్పుడు ముందుండే ఈ అబ్బాయి.ఒకటి నుండి 5వ తరగతి వరకు శ్రీ చైతన్య బెంగళూరు నందు 6,7 తరగతులు బీజీఎస్ స్కూల్ బెంగళూరు నందు,8,12 తరగతులు నారాయణ కాలేజ్ బెంగళూర్ నందు అభ్యసించారు.జేఈఈ అడ్వాన్స్ ఆల్ ఇండియా సెకండ్ ర్యాంక్ సాధించడం పట్ల బంధువులు శ్రేయోభిలాషులు గణేష్ యాదవ్ అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమ ఆశీస్సులను అబ్బాయికి అందించారు. ఇలాంటి ఎన్నో ఉన్నత శిఖరాలను అబ్బాయి అధిరోహించాలని ఈ సందర్భంగా వారు మంచి చేసే వారికి ఆ పరమాత్ముడు ఎప్పుడూ తోడుంటాడని ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను వారు తెలియజేశారు.

ఆగని ఏనుగుల దాడులు

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: పులి చెర్ల మండలంలోని కల్లూరు ,పాతపేట, చల్లవారిపల్లె పంచాయతీలలో శనివారం రాత్రి పంట పొలాలపై ఏనుగులు దాడులు చేసి పంటలు నాశనం చేస్తున్నాయి. చల్లా వారి పల్లె , పాతపేట పంచాయతీ పరిధిలో రైతులు శివకుమార్ ఎస్ .వి రమణ, లక్ష్మయ్య మామిడి తోటలపై ఏనుగుల దాడి చేసి మామిడి చెట్లను విరిచి వేసి డ్రిప్పు పైపులు ధ్వంసం చేశాయి గత పది రోజులుగా ఏనుగులు దాడులు చేస్తున్నడం పంటలు నష్టపోవడంతో రైతులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు.

పులిచెర్ల ఎంఈఓ-2 పోకల తాతయ్య

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండల విద్యాశాఖ అధికారి-2 గా పోకల తాతయ్యను నియమించారు. ఈయన రొంపిచర్ల బాలుర జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉంటున్నారు. ప్రధానోపాధ్యాయుల నుంచి ఎంఈఓ-2 గా పదోన్నతి పొందినారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు ఉత్తర్వులు జారీ చేశారు.

గ్రామాలలో సోలార్ విద్యుత్ దీపాలు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం తుడుము వారి పల్లెలో సోలార్ విద్యుత్ విధి దీపాలను ఏర్పాటు చేశారు. వాటర్ షెడ్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ గ్రామాలలో సబ్సిడీపై సోలార్ విద్యుత్ విధిదీపాలను ఏర్పాటు చేస్తున్నారు ఇందులో భాగంగా తుడుం వారి పల్లెలో శనివారం సోలార్ విద్యుత్ వీధి దీపాలను అమర్చారు. ఈ సందర్భంగా వాటర్ షెడ్ టి ఓ షబ్బీర్ అలీ మాట్లాడుతూ వాటర్ షెడ్ పథకాన్ని గ్రామస్తుల సద్వినియోగం చేసుకోవాలని సోలార్ విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటుతో విద్యుత్ ఆదావుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మామిడి రైతును నట్టేట ముంచిన ప్రభుత్వం

జిల్లాలో ఉప ముఖ్యమంత్రి ఇద్దరు మంత్రులు ఉన్నా పట్టించుకోని వైనం

గిట్టుబాటు ధర కోసం కలెక్టరేట్ ముట్టడి - పి.జనార్దన్, జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర - పుంగనూరు : రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను నట్టేట ముంచుతూ ఉందని మద్దతు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి జనార్దన్ పేర్కొన్నారు ఆదివారం పుంగనూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రకటించిన మద్దతు ధర 19 కాపుకి కల్పించకపోవడం దారుణం అన్నారు మార్కెట్ లో వ్యాపారులు యాజమాన్లకు గిట్టుబాటు ధరకు కొనని ఎడల ప్రభుత్వమే ధరల స్థిరీకరణ నిధి నుండి నిధులు కేటాయించి 20 రూపాయలు చొప్పున కొనుగోలు చేసేలా చూడాలన్నారు గతంలో ధరలు పడిపోయిన సందర్భాల్లో 2019లో కిలోకి రెండు రూపాయల 50 పెసలు సబ్సిడీ ఇచ్చిన విషయము గుర్తు చేశారు జిల్లాలో ఉపముఖ్యమంత్రి ఇద్దరు మంత్రులు ఉన్నా మామిడి ఎగుమతులు చేసే విషయంలో గిట్టుబాటు ధరల్లో కల్పించకపోవడంలో పట్టించుకోక రైతుల్ని ఇబ్బందులు పాలు చేస్తూ ఉన్నారని విమర్శించారు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రదర్శించి గిట్టుబాటు ధరలు కల్పించకుండా జిల్లా కలెక్టర్ ను ముట్టరిస్తామని తెలిపారు ఈ సమావేశంలో రైతు సంఘం నేతలు బి నాగరాజు, జయరాం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బిసి లపై కక్ష కట్టిన జగన్ :డా.యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి : తన అధికార దాహాన్ని తీర్చుకోవడానికి అవసరమైన మద్దతు కూడగట్టడంలో భాగంగా ఎన్నో అబద్దపు హామీలు గుప్పించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 60శాతం పైగా ఉన్న బిసిల ఓట్లు దండుకొని, అధికారం చేపట్టిన తరువాత నుండి బిసి లపై కక్ష కట్టిన జగన్మోహన్ రెడ్డి బిసిల అంతమే లక్ష్యంగా అరాచకానికి పాల్పడుతున్నారని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు ఆరోపించారు.తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన వంద సంక్షేమ పథకాలను రద్దు చేసి, రూ.34 వేల కోట్ల బీసీ నిధులను దారి మళ్లించిన వైఎస్ జగన్ బీసీ ద్రోహిగా చరిత్ర కెక్కారని ఉమేష్ ఆరోపించారు.స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లకు కోత కోసి సుమారు 16,800 రాజ్యాంగబద్ద పదవులను బీసీలకు దూరం చేసి, బీసీల అసైన్డ్ భూములు 8వేల ఎకరాలు బలవంతంగా స్వాధీనం చేసుకున్న ద్రోహి జగన్ అని ఉమేష్ ఆరోపించారు.26 మంది బీసీ నేతల్ని హత్య చేయడం, 650 మంది బీసీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడం మరియు వేలాది మంది బిసి లపై దాడులకు పాల్పడి, బీసీల శవాలనే తన అధికారానికి సోపానానాలుగా జగన్ రెడ్డి ఉపయోగించుకున్నాడని ఉమేష్ ఆరోపించారు.నిన్నటి రోజున బాపట్ల జిల్లా, చెరుకుపల్లి మండలం, ఉప్పాలవారిపాలెంలో పదో తరగతి చదువుకునే అమర్‌నాథ్ అనే ఒక అబ్బాయి తన సోదరికి రక్షణగా నిలబడి, ఆకతాయిలను ఎదిరించినందుకు వైకాపా రౌడీ మూకల చేత అతి కిరాతకంగా చంపబడటం అత్యంత బాధాకరమైన విషయమని ఉమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.తప్పు చేసినవారికి చట్టపరమైన దండనను విధింపచేయడంలో పోలీసు వ్యవస్థ యొక్క వైఫల్యం కారణంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక శక్తులు పేట్రేగిపోతూ హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు మరియు దొంగతనాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నేరాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేశారని ఉమేష్ ఆరోపించారు.నేరాల నియంత్రణలో అలసత్వం ప్రదర్శిస్తూ అధికార పార్టీకి చెందిన నాయకుల వద్ద చట్టాన్ని తాకట్టు పెట్టిన కొందరు పోలీసుల కారణంగానే ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక శక్తులు చెలరేగిపోతున్నాయని ఉమేష్ ఆరోపించారు. ముక్కుపచ్చలారని తన తమ్ముడిని పోగొట్టుకున్న అమర్‌నాథ్ సోదరికి సామాజిక భద్రత కల్పించి, అమర్‌నాథ్ హత్య కేసు విచారణను మూడు వారాల లోగా పూర్తి చేసి హంతకులకు ఉరి శిక్ష లాంటి కఠిన శిక్షలు విధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రశ్నిస్తే హత్య -ఇది రాష్ట్రంలో జరుగుతున్న తంతు

రాజోలు ఘటనను ఖండించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పలమనేరు :నేరాలు-ఘోరాలులో రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం నెంబర్ వన్ చేయాలనుకుంటున్నదని పలమనేరు టిడిపి నాయకులు విమర్శించారు. రేపల్లి నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం, రాజోలులో నిన్న వైసీపీ అల్లరి మూకలు అమర్నాథ్ అనే బీసీ బాలుడిని పెట్రోల్ పోసి తగులబెట్టిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మీడియా సమావేశంలో రాజోలు ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తన సోదరిని వేధిస్తున్నాడని ప్రశ్నించిన పదవ తరగతి చదువుతున్న పసివాడిని వైకాపాకు చెందిన వెంకటేశ్వర రెడ్డి పెట్రోల్ పోసి మట్టు పెట్టడం చాలా దారుణం అన్నారు. అమరనాథ్ మృతి ఘటన తలుచుకుంటే కలచివేస్తోందని ఈ ఘటనకు బాధ్యులైన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరైనా అడిగినా మాట్లాడినా వారిపై దాడి చేయడం, ఫలానా కావాలని ప్రశ్నిస్తే వారిని హత్య చేయడం ఇది రాష్ట్రంలో జరుగుతున్న తంతు అని పేర్కొన్నారు. ఏదేమైనా రాజోలు ఘటన చాలా బాధాకరమని, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, సుబ్రమణ్యం గౌడు, ఖాజా పీర్, నాగరాజు, మదన్, శ్రీధర్,మురళీ, సుబ్బ నాగయ్య, శ్రీనివాసులు, లోకేష్,సుధాకర్, బాబాజాన్,సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

అభినయ్ చొరవ...

కృష్ణంనాయుడు కుంటకు పూర్వ వైభవం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదాల చెంత, అలిపిరి సమీపంలోని చెన్నారెడ్డి కాలనీలో పురాతన కృష్ణంనాయుడికుంట ఉంది. తిరుమలకు వెళ్లే భక్తుల దప్పిక, ఇతరత్రా అవసరాలు తీర్చేందుకు శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ఈ కుంటను తవ్వినట్టు స్థానికులు చెబుతున్నారు. సుమారు 50 అడుగుల లోతున్న కుంట కాలక్రమంలో పూడికతో మరుగున పడిపోయింది. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా నాలుగేళ్ల క్రితం ప్రతిపక్ష పార్టీకి చెందిన యువ నాయకుడిగా భూమన అభినయ్‌రెడ్డి దృష్టికి స్థానికులు కృష్ణంనాయుడి కుంట దుస్థితిని తీసుకెళ్లారు. మానవ చరిత్రను తెలియజేసే పురాతన ఆనవాళ్ల గురించి తెలుసుకోవాలనే తపన పుష్కలంగా కలిగిన అభినయ్ వెంటనే ఆ కుంటను సందర్శించారు. సుందరమైన రాతి కట్టడంతో కనిపించిన ఆ కుంటను చూడానికి అభినయ్ ఆశ్చర్యానందానికి గురయ్యారు.వైసీపీ అధికారంలోకి వస్తే, కృష్ణంనాయుడికుంటను పునర్నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకునే క్రమంలో ఏడు నెలల క్రితం పునర్నిర్మాణ పనుల్ని తిరుపతి డిప్యూటీ మేయర్ హోదాలో అభినయ్ ప్రారంభించారు. కుంట రూపం దెబ్బతినకుండా రాతితో మరింత సుందరగా నిర్మాణ పనులు చేపట్టేలా అభినయ్ చర్యలు తీసుకున్నారు. పూడికను ఎత్తి వేయించారు. కుంటలో ప్రమాదవశాత్తు ఎవరూ పడకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేయించారు. అలాగే కుంట చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయడం విశేషం. ఒక యువ నాయకుడు తలచుకుంటే పురాతన వైభవం మళ్లీ ఎలా తెచ్చుకోవచ్చో కృష్ణంనాయుడి కుంటే నిలువెత్తు నిదర్శనం. కృష్ణంనాయుడికుంటను గుర్తించడం ఒక ఎత్తైతే, దాన్ని పునర్నిర్మించాలని అభినయ్ సంకల్పించడం సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.అభినయ్ కాపాడింది కేవలం ఒక కుంటను కాదని, ప్రాచీన సంపదను అని తిరుపతి ప్రజానీకం అభినందిస్తోంది. ఈ కుంటను పునరుద్ధరించడం వల్ల మనుషులు శాశ్వతం కాదని, వారి పనులే కలకాలం నిలిచిపోతాయనే చర్చకు తెరలేచింది. కృష్ణంనాయుడి కుంటను తవ్వించిన శ్రీకృష్ణందేవరాయులైతే, దానికి మళ్లీ పూర్వవైభవం తెస్తున్న అభినవ యువ నాయకుడు అభినయ్ అని నగర వాసులు ప్రశంసిస్తున్నారు..అతి త్వరలో ఈ కృష్ణంనాయుడి కుంట నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రానున్నది..

భవన నిర్మాణ కార్మిక సంఘం

వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు :గూడూరులో భవన నిర్మాణ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద రోడ్డులోని భవన నిర్మాణ కార్మిక సంఘం 27వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శి,లు సయ్యద్ రఫీ, సేలం శేఖరాచారి అధ్యక్షతన చిత్రపటానికి పూలమాలలు వేసి 27 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ సీనియర్ నాయకుడు, వ్యవస్థాపకుడు పుట్టా శంకరయ్య, సహాయ కార్యదర్శి జి.మధు, సహాయ అధ్యక్షుడు పర్వతాల శివయ్య, కమిటీ సభ్యులు బండి కిష్టయ్య, కువైట్ బాబు, నాగేంద్ర, బి. లక్ష్మయ్య, సారథి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్సార్ జాతీయ స్థాయి కథల పోటీలకు ఆహ్వానం

విశాలాంధ్ర-పలమనేరు:కీ.శే. శ్రీ మలిశెట్టి సీతారామ్ స్మారకార్థం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఔత్సాహిక రచయితల నుండి కథలను ఆహ్వానిస్తున్నామని బహుమతి పొందిన కథలతో బాటు మరి కొన్ని ఎంపిక చేసిన కథలతో "కథా ప్రపంచం 2023" పుస్తకం ప్రచురించబడుతుందనిఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి మలిశెట్టి శ్యామ్ ప్రసాద్పలమనేరు రచయితల సంఘం అధ్యక్షుడు పలమనేరు బాలాజీ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.కథల్లో నవ్యత సృజన కలిగిన కథలకు ప్రాధాన్యత ఉంటుంది.ప్రథమ బహుమతి: రూ.5,000/- ద్వితీయబహుమతి:రూ3,000/- తృతీయ బహుమతి: రూ.2,000/-అని కథలు చేరడానికి చివరి తేదీ: జూలై 15, 2023 అని కథల నిడివి డిటిపి చేసినట్లయితే పిడిఎఫ్ ఐదు పేజీలకు మించకుండా లేదా స్పష్టమైన చేతి రాతలో కొట్టివేతలు లేకుండా 10పేజీలకు మించకుండా హామీపత్రంరచయిత పూర్తి చిరునామా ఫోన్ నంబర్ సహా కథలను పలమనేరు బాలాజీ పలమనేరు రచయితల సంఘం 6/219 గుడియాత్తం రోడ్, పలమనేరు 517408,చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్.చిరునామాకు పంపాలని తెలిపారు. ఏ ప్రాంతంలోని తెలుగువారైనా ఈ కథల పోటీలో పాల్గొనవచ్చునని అనువాద రచనలు అనుసరణలు ఇతర పోటీలలో ఇప్పటికే పరిశీలనలో ఉన్న కథలను పంపరాదని గతంలో మలిశెట్టి సీతారాం స్మారక కథల పోటీలకు కథలు పంపిన వారు బహుమతులు పొందిన వారు కూడా ప్రస్తుత కథల పోటీలో పాల్గొనవచ్చునని వారుతెలిపారు.

నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాలులో ఆదివారం డాక్టర్ సిఆర్. రెడ్డి ఆసరా పథకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ మండల శాఖల నుంచి వచ్చిన 20 మంది రెడ్డి బంధువులకు ఒక నెలకు సరిపడా ఫలసరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్ రెడ్డి, రోహిణి దంపతులు వివిధ శాఖల నుంచి వచ్చిన రెడ్డి ప్రతినిధులు పాల్గొన్నారు. డాక్టర్ రోహిణి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిర్వహించడం వలన కలిగే సంతృప్తి వెలకట్టలేమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని మా వారసులు కూడా నిర్వహిస్తారని తెలిపారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని ఎటువంటి అడ్డంకులు లేకుండా కొనసాగిస్తామని తెలిపారు. డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, ధనుంజయరెడ్డి, శివరామిరెడ్డి, ప్రజేందర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ప్రహల్లాద రెడ్డి, హరినాథ్ రెడ్డి, బలరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, జైపాల్ రెడ్డి, సురేష్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండీపేటలో ఘనంగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర-పలమనేరు:పలమనేరు మండలంలోని మండపేటలో గంగమ్మ జాతరను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గంగమ్మ జాతరకు హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించి అందరూ సుభిక్షంగా ఉండాలని వారి సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్ నాయుడు, నాగరాజు రెడ్డి, స్వతంత్ర బాబు, వెంకటముని రెడ్డి, గిరి, వాసు మరియు పట్టణ నాయకులు ఆర్బిసి కుట్టి, గిరిబాబు,మోహన్, శీనా, సుబ్బు మరియు గంగవరం నాయకులు గిరిధర్ గోపాల్,అశోక్,మురళి తదితరులు పాల్గొన్నారు.

బోయకొండలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర - చౌడేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు కర్ణాటక ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయాన్నే క్యూ లైన్ నందు బారులు తీరారు సెలవు రోజు కావడంతో స్కూల్ పిల్లలు అధిక సంఖ్యలో బోయకొండ చేరుకొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ముడుపులు కానుకలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. బియ్యం, బెల్లం, పప్పు అమ్మవారికి సమర్పించారు. అర్చకులు అమావాస్య పూజలు అత్యంత వైభవంగా జరిపించారు. ప్రత్యేక అలంకరణలను అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ సిబ్బంది భక్తులకు తీర్థ ప్రసాదాలు అందరికీ అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరుణిఘర్ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-పలమనేరు : స్థానిక పట్టణంలోని పాత పేటలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఇందులో గౌరవ అధ్యక్షులుగా సివి కుమార్, సలహాదారుడు సుధాకర్ పిళ్ళై, అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం పెళ్లై, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్ పిళ్ళై,చంద్రశేఖర్, హరినాథ్ పిళ్ళై, కిషోర్, హేమాద్రి, కార్యదర్శిగా కే సి జయశంకర్, కోశాధికారిగా కే మురళి, ఉప కార్యదర్శిగా జ్యోతీశ్వర్, భాస్కర్ పిళ్ళై,వేణుగోపాల్,రమణ, రాజేంద్ర బాబు తదితరులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లో ఆదివారం ఉదయం 10.00 గంటల మధ్యాహ్నం 2.00 గంటల వరకు మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిఈఎస్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. మండల వ్యాప్తంగా సుమారు 110 మంది పైగా రోగులు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఇందులో 30మంది కంటి ఆపరేషన్ కొరకు ఎంపికైనారు. మహతి ఫౌండేషన్ ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజానికి మంచి చేయాలనే సేవా దృక్పథంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని ఆ సంస్థ అధ్యక్షులు నాగరాజు అన్నారు. చికిత్సలు కోసం హాజరైన వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేసారు. ఆపరేషన్ కొరకు ఎంపికైనవారు చికిత్సలు అనంతరం వరకు అన్ని సదుపాయాలు మహతి ఫౌండేషన్ భరిస్తుందని ఆ సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాసులు తెలిపారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజనా, సిబ్బంది, చీలంపల్లి సుబ్రమణ్యం, బైరెడ్డిపల్లి రవి,సరవనన్న, నాని పాల్గొన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ వల్ల ఆరోగ్యం మేలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : శుద్ధగుంట గ్రామం పక్కన డ్రాగన్ ఫ్రూట్ కల్టివేషన్ నిర్వాహకులు సుగుణ, రమేష్ గత సంవత్సరం ప్రారంభించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట కరెక్ట్‌గా సంవత్సరానికి ఈ ఫ్రూట్ రావడం జరిగినది. ఈ ఫ్రూట్ వల్ల షుగర్, బీపీ రక్త బలహీనత వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు జరుగుతుందని నిర్వాహకులు అంటున్నారు. ఈ డ్రాగన్ ఫ్రూట్ బయట 200 నుంచి 300 రూపాయలు కేజీ అమ్ముతున్నారు కానీ నిర్వాహకులు ఇక్కడ అతి తక్కువ ధరకే 150 నుంచి 200 రూపాయలకే ఇస్తామని తెలియజేశారు. ఈ పంటను పండించాలంటే కూడా మొక్కలను కూడా సరఫరా చేస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-గంగవరం:మండలంలోని పత్తికొండ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వంకార్యక్రమంనిర్వహిస్తున్నట్లు ఎంపీ డీ ఓ తెలిపారు.నేడుసోమవారం ఆపించేట్టిపల్లి, కొత్తగూర్భిపల్లి, పెద్దినేపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ప్రజలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవాలని కోరారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన ఏర్పాట్లు

విశాలాంధ్ర - వి. కోట : మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు డిస్ క్వాలిఫైడ్ యంపీ రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద పుట్టిన రోజు వేడుకలను ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు ఘనంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కర్నాటక ఎన్నికల్లో సాధించిన విజయంతో దేశంలో కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా ముందుకు వెళతామని పేర్కొన్నారు. 4380 కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర చేపట్టి దేశాన్ని కలుపుదాం ద్వేషాన్ని వీడుదాం అనే నినాదంతో ప్రజల సమస్యల్ని దగ్గర నుండి తెలుసుకున్న గొప్ప దార్శనికుడు కాబోయే భారత ప్రధాని, రాహుల్ గాంధీ అని అన్నారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు,కర్షక కార్మికులు, యువకులు అందరు పాల్గొనాలని జిల్లా మైనార్టీ అధ్యక్షులు బి. ఇనాయతుల్లా ఖాన్ పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

ఆక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి పేద కుటుంబంపై దాడి

విశాలాంధ్ర - రేణిగుంట : ఆక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి మా కుటుంబంపై దాడి చేసారని మురుగ కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. రేణిగుంట పంచాయతీ ఆదివారం పాత చెక్‌పోస్టు వద్ద 40 సంవత్సరాల ఇల్లు నిర్మించుకొని చిరుదుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తున్న మురుగ కుటుంబాన్ని చర్చి పాస్టర్ ఆధ్వర్యంలో చర్చ్ సభ్యులు మురగ ఇంటిలోకి ప్రవేశించి సామాన్లంతా బయట వేసి గెంటివేయడం జరిగింది. బాధిత కుటుంబం మురుగ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా నివాసముంటున్న ఇల్లు చర్చికి సంబంధించినదని చెబుతూ ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా దౌర్జన్యంగా అందరూ ఏకమై పేద కుటుంబం అయిన తమపై దౌర్జన్యం చేసి వీధిన పడేసారని అన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన ఆ కుటుంబానికి అండగా ఉండకపోయినా పర్లేదు కానీ అక్కడే ఉండి వారు చేస్తున్న దౌర్జన్యాన్ని వీక్షించడం దారుణం అని వాపోయారు. ఒక కుటుంబం 40 సంవత్సరాలుగా ఒకే స్థలంలో నివాసం ఉంటుండగా కక్ష కట్టుకొని కొందరు వ్యక్తులు పాస్టర్ తో చేరుకొని ఆ కుటుంబాన్ని వేధిస్తున్నారన్నారు. ఈ సమస్యపై ఎన్నో సంవత్సరాలుగా చర్చ్ వారితో పోరాటం చేస్తున్నామని, మాకు తగిన న్యాయం చేయాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుకుంటున్నామన్నారు.

ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకే పరిమితం:పిడిఎస్‌యూ

విశాలాంధ్ర - తిరుపతి: పాలక రాష్ట్ర ప్రభుత్వం విద్యాలయాలు ప్రారంభమై రోజులు గడుస్తున్న 25% కూడా పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందించకపోవడం సిగ్గుచేటని ఈ ప్రభుత్వం ప్రచారాలకే పరిమితమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూషణం, ప్రధాన కార్యదర్శి భాస్కర్ లు ఎద్దేవా చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియా ముందు మాట్లాడుతూ ఈనెల 16,17,18 తేదీలలో స్థానిక తమ కార్యాలయంలో శిక్షణ తరగతులను నిర్వహించామన్నారు. ఈ తరగతులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసించామన్నారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్రంనలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. తమ సంఘం వ్యవస్థాపకులు జార్జిరెడ్డి జన్మించిన ఈ జిల్లా కేంద్రంగా ఆయన స్ఫూర్తితో విద్యార్థులను చైతన్యపరిచే దిశగా ఈ తరగతులను నిర్వహించామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పిడి ఎస్యూ నాయకులు ఆదిశేషు, రాజేష్, వినోద్, వీరేంద్ర, క్రాంతి, ధన శేఖర్, రాంబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్ ఆస్పత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం గుంటకిందపల్లి పంచాయతీ పరిధిలోని ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్కు వద్ద ఆదివారం తిరుపతి ఎమ్మెస్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ ఆస్పత్రి డాక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో వంద మందికి పైగా ఉచిత వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. అదేవిధంగా అన్ని రకాల ఇన్సూరెన్స్, ఈఎస్ఐ కార్డుదారులకు ఉచితంగా అన్ని చికిత్సలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేమాలమ్మ అంకమ్మ సేవలో బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం గంగల పూడి గ్రామంలో వెలసిన వేమాలమ్మ అంకమ్మ అమ్మ వారిని ఆదివారం దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ దర్శించుకున్నారు. గంగలపూడి గ్రామస్థులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. బొజ్జల బృందమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గంగలపూడి వాసులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం గ్రామ నాయకులు ఇచ్చిన విందుకుకి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చెలికం పాపిరెడ్డి, చెంచయ్యనాయుడు, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, హరి పాల్గొన్నారు.

ఐదు లక్షల విలువగల రాగి చోరీ: ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర-చిల్లకూరు: తిమ్మనగారి పాళెం ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలో రాగి ముద్దల చోరీలో కంపెనీ లో పనిచేసే ముగ్గురు ఉద్యోగులను చిల్లకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. సుమంత్, కిషోర్, అరవింద్ లు కలసి ఇదు లక్షల రూపాయల విలువ కలిగిన రాగి వస్తువులు అపహరణకు కారణం అని వెల్లడించారు. సిఐ దశరదరామయ్య, ఎస్ఐ గోపాల్ వారి బృందం గట్టి కృషితో చోరీ కేసు చేధించడం జరిగింది.

ఈఏపీసెట్ -2023 ఫలితాలలో శివాని స్టడీ సర్కిల్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - గూడూరు : ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో గూడూరు పట్టణంలోని శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం శివాని స్టడీ సర్కిల్ లో కరెస్పాండెంట్ మరుపూరు శివకుమార్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎం. పూజిత 8953 వ ర్యాంక్, పి.నిఖిత 9497వ ర్యాంక్,15వేలలోపు 6 మంది, 20 వేల లోపు 9 మంది, 25 వేల లోపు 14 మంది వెరసి 125 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతు శివాని స్టడీ సర్కిల్ అన్నీ పోటీ పరీక్షలు కోచింగ్ ఇస్తు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మల్లికార్జున, మునిరాజా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృత్యు కుహరాలుగా భూగర్భ గ్యాస్ పైప్ లైన్ గుంతలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సమీపంలోని హెూండా షోరూం వద్ద శనివారం ఏజీఅండ్ పీ కంపెనీ భూగర్భ గ్యాస్ పైప్ లైన్ కోసం తవ్విన గుంతలో ఇద్దరు యువకులు పడిపోయారు. వివరాల మేరకు గూడూరు ఇందిరానగర్ కు చెందిన వంశీ, మోహన్ కృష్ణ శనివారం రాత్రి గూడూరు నుండి చిల్లకూరుకు వెళుతున్నారు. మార్గమధ్యంలో హెూండా షోరూం వద్ద భూగర్భ గ్యాస్ పైప్ లైన్ కోసం తవ్విన గుంతలో బైక్‌తో సహా పడిపోయారు. గుంత వర్షపునీటితో నిండి ఉండడంతో కూరుకుపోయారు. స్పృహ తప్పి గుంతలోనే ఉదయం వరకూ అలాగే పడి ఉన్నారు. వాహనచోదకులు ఆదివారం ఉదయం ఇద్దరు యువకులు గుంతలో పడి ఉండడాన్ని గుర్తించారు. వెంటనే 108 వాహనంలో గూడూరు ఏరియి ఆస్పత్రికి తరలించారు. వంశీ అనే యువకుడికి నడుములు విరిగిపోయాయి. కదలలేని స్థితిలో అతికష్టంపై సీటీ స్కానింగ్ తీయించి పరిస్థితి సీరియస్ గా ఉడడంతో నెల్లూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఇతను బెంగుళూరులో కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటూ వారాంతపు సెలవులో గూడూరుకు వచ్చి ఈ ప్రమాదంలో పడ్డాడు. అలాగే మరో యువకుడు మోహనకృష్ణ స్థానికంగా ఓ గోడౌన్ లో పనిచేస్తున్నాడు. ఎంతసేపటికి స్పృహలోకి రాకపోవడంతో వెంటనే బంధువులు మోహనకృష్ణను కూడా నెల్లూరుకు తరలించారు. గూడూరు పట్టణమంతా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే భూగర్భ పైప్ లైన్ కోసం రోడ్లు ధ్వంసం చేసి గుంతలు తవ్వేస్తున్నారు. స్థానిక ప్రజలు ఏజీఅండ్ పి, సిటీ గ్యాస్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధులను అడ్డుకుంటున్నా అనుమతులున్నాయంటూ ఎదురు తిరుగుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లకముందే గుంతలు పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా అధికారులు స్పందించని పక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని పలువురు హెచ్చరిస్తున్నారు.

విద్యుత్ చార్జీల పెంపు మోయలేని భారంగా తయారైంది

ప్రజలు తిరగబడితే తప్ప పరిష్కారం లేదు: మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేసిన విద్యుత్ భారాలు మోయలేని విధంగా తయారయ్యాయని సిపిఎం మాజీ ఎంపీ, పెనుమల్లి మధు అన్నారు. పెంచిన విద్యుత్ భారాలపై ఆదివారం తిరుపతిలోని సుందరయ్య నగర్ లో పర్యటించి... పెంచిన కరెంటు బిల్లులపై ప్రజల అభిప్రాయాలను మధు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి. మధు మాట్లాడుతూ ప్రతి ఇంటికి రూ. 300 నుండి రెండు వేల రూపాయల వరకు కరెంట్ బిల్లులు పెరిగాయని అన్నారు. ట్రూ అప్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఫిక్స్ డ్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు మోయలేని విధంగా వేయడం తగదని అన్నారు. పెరిగిన ధరలతో ప్రజలు అల్లాడుతుంటే, దొంగ చాటున కరెంట్ ఛార్జీలు పెంచడం అన్యాయం అన్నారు. వ్యవసాయ పంప్ సెట్ లకు మీటర్లు బిగించి రైతుల పై భారాలు మోపడమే కాకుండా, ఉచిత విద్యుత్తుకు మంగళం పాడుతున్నారని, తద్వారా రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారులతో పెద్ద ఎత్తున ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే వైసీపీ ప్రభుత్వం ఇంటికి పోవడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా సుందరయ్య నగర్ కాలనీవాసులు పలువురు తమ బిల్లులను తెచ్చి మధుకు చూపారు. లక్ష్మీదేవి అనే మహిళ మాట్లాడుతూ గతంలో తమకు రూ.300 బిల్లు వచ్చేదని గడచిన నెలలో రూ.2000కి చేరుకుందని ఆవేదనతో తెలిపారు. కాలనీలోని పలువురు ప్రజలు ఐదు నెలలకు రావలసిన బిల్లు ఒక్క నెలకే వచ్చిందని, పెరిగిన తమ బిల్లులను ప్రదర్శిస్తూ మధుకి వివరించారు. పెరిగిన కరెంటు చార్జీలపై తిరగబడాలని మధు ప్రజలకు పిలుపునిచ్చారు. ఊరుకుంటే ధరలు తగ్గవని, తిరగబడి ఏలికలకు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, సిపిఎం నాయకులు టి. సుబ్రమణ్యం, ఎస్ జయచంద్ర, ఎం మాధవ్, పి. సాయి లక్ష్మి, ఆర్. లక్ష్మి, ఎం. నరేంద్ర, కే వేణు, పి. ముని రాజా, జి చిన్నబాబు, పి బుజ్జి, పి. చిన్నా, ఎం. జయంతి, పి రమేష్, రామ్మూర్తి, గంగులప్ప, రాజు, తంజావూరు మురళి, సుందరయ్య నగర్ లోని పలువురు సిపిఎం కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

ఇసుక అక్రమ రవాణా-పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : తిరుపతి జిల్లా నుండి గాజులమద్యం ఇసుక రిచ్ వద్ద లెక్క పక్క లేకుండా గుత్తేదారులు పెద్ద పెద్ద టిప్పర్లతో తరలించేందుకు కాంట్రాక్టర్ వద్ద ఒప్పందం కుదిర్చుకున్నారు. రాత్రిననకా పగలనకా డూప్లికేట్ పర్మిట్ తీసుకొని రేణిగుంట నుండి నగరి వరకు చేస్తువేస్తున్నారు. దీనిపై స్థానికులు జగనన్న కాలనీకి మాత్రం ఇసుక కొరత వెంటాడుతోంది. ప్రైవేటు కాంట్రాక్టుకు మాత్రం రీచ్‌లో నుండి ఎంతైనా ఇసుక తరలిస్తున్నారు. రీచ్‌లో నిర్వహిస్తున్న అధికారులు మాయమాటలతో చేస్తున్నారా లేక పర్మనెంట్ బిల్లుతో తెస్తున్నారా ఎవరికి అర్థం కాలేని పరిస్థితి . జనావాసాల నడుమ ఇసుక తరలిస్తుండటంతో జనం కళ్ళలో దుమ్ము కొడుతూ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపైన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోరు. ఒక పేదవాడు మాత్రం ఇసుకను తోలుకుంటే మాత్రం ఎన్నో అంక్షలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే అధికారులు ఏమాత్రం విధి విధానాలు నిర్వహిస్తున్నారన్నది అందరికీ అర్థమవుతుంది. ఇప్పటికైనా సంబంధించిన జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో రీచ్ వద్ద ప్రజా సంఘ నాయకులతో ముట్టడి కార్యక్రమం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

బీసీల హక్కుల సాధనకై ఐక్యత చాటుదాం

ఓబిసి మహాసభ సన్నాహక సమావేశంలో నేతలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : దేశవ్యాప్తంగా, ఇటు రాష్ట్రవ్యాప్తంగా జనాభా దామాషాలో అత్యధిక శాతం బిసిలు ఉన్న రాజ్యాధికారం, పదవులు, హక్కులను సాధించుకోవడంలో వెనకబడే ఉన్నామని ఐక్యంగా ఉండి హక్కుల సాధనకై కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు పిలుపునిచ్చారు. ఆదివారం తిరుపతి నగర పరిధిలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఆగస్టు 7న నిర్వహించనున్న జాతీయ ఓబిసి మహాసభను జయప్రదం చేయడానికి తిరుపతి జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంఘం ముఖ్య నేతలు, జిల్లా అధ్యక్షులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ బలీయమైన బీసీలు కేవలం ఓటర్లుగా మాత్రమే గుర్తింపు పొందుతున్నారని, రాజకీయ బలోపేతంతోనే బీసీల హక్కులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. ఇదే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నుండి నాయకులుగా ఎదిగిన వారు ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు ఇలా అనేక పదవులు అనుభవించారని గుర్తు చేశారు. జాతీయ ఓబీసీ మహాసభకు అత్యధిక సంఖ్యలో బీసీలు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. మహాసభకు రాయలసీమ నియోజకవర్గాల్లో నుండి బీసీలు హాజరయ్యేందుకు సభ లక్ష్యాలను కరపత్రాలుగా అందిస్తూ ప్రచార రథాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించామన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు చెందవలసిన ప్రాతినిధ్య పదవులను కేటాయించే విధంగా ఐక్య పోరాటం చేయాలని సూచించారు. ఈ సన్నాహక సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్కే యాదవ్, వెంకటేశ్వర్లు, రఘుపతి, జ్ఞాన జగదీష్, బ్రహ్మానంద శర్మ, చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు మధు ఆచారి, నాగేంద్ర, జయచంద్ర రాయలసీమ పరిధిలోని నూతన జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

నాపై హత్యా ప్రయత్నానికి కుట్ర-ఎంపిటిసి బోస్ చంద్రారెడ్డి

హైడ్రామా నడుమ సద్దుమణిగిన రంగంపేట వివాదం

విశాలాంధ్ర - చంద్రగిరి : ఏ.రంగంపేట ఎంపీటీసీ కాయం బోస్ చంద్రారెడ్డి అయిన నాపై మరియు మా గ్రామ వైస్ సర్పంచ్ మౌనిష్ రెడ్డి పైన మోహన్ బాబు అనుచరులు ఆత్యాయత్నం కుట్రపన్నారని ఆదివారం వారు ఆరోపించారు. సర్వే నం.10/2 లోని 0.10 సెంట్లు స్థలం కోసం గత కొన్ని రోజులుగా ఎం.బి.యు కు రంగంపేట పంచాయితీ ప్రజలకు వివాదం నడుస్తోంది. శనివారం ఈ సర్వే నెంబర్ కు సంబంధించి సమాచార హక్కు ద్వారా వివరాలు కోరామని అంతే రాత్రి తిరుపతిలో ఉంటున్న ఎంపీటీసీ బోస్ చంద్రారెడ్డి ఇంటికి 6 మంది వ్యక్తులు మూడు దపాలుగా మారణాయుధాలతో వెళ్లి హత్యాయత్నానికి ప్రయత్నించారని అందులో ఐదు మంది పారిపోగా ఒకరిని పట్టుకొని విచారించగా తన పేరు హేమంత్ అని ఎం.బి.యు.లో 10 రోజులు క్రితం బౌన్సర్ గా చేరినట్లు తెలిపారని తమను సునీల్ చక్రవర్తి పంపించారని ఎంబీయు లో పిఆర్వో గా పని చేస్తున్న సతీష్, ఎంపీటీసీ బోస్ చంద్రారెడ్డి, రంగంపేట వైస్ సర్పంచ్ మౌనిష్ రెడ్డిల ఫోటో పంపుతూ 3000 రూపాయలు నగదు పంపించి నట్లు తెలిపారు. మరొక ఆరు మందిని రంగంపేట వద్ద తమ ఇండ్ల వద్దకు పంపించినట్లు హేమంత్ తెలపడంతో రాత్రి రంగంపేటకు వచ్చి వారికోసం గాలించామని అన్నారు. శనివారం రాత్రి రంగంపేటలో మోహన్ బాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేసి కొద్దిసేపు ఆందోళన చేపట్టినట్లు తెలిసింది. అనంతరం ఆదివారం ఉదయం చంద్రగిరి పోలీసులకు హేమంత్ ను స్వాధీనం చేసి మీడియా ప్రతినిధులతో రాత్రి జరిగిన సంఘటనను వివరించారు. రాత్రి ఘటన, ఉదయం ఆరోపణ, మధ్యాహ్నం ఫ్లేట్ ఫిరాయింపు. చంద్రగిరి మండలం ఏ.రంగంపేట ఎంపీటీసీ కాయం బోస్ చంద్రారెడ్డి తనపై శనివారం రాత్రి అత్యాయత్నం ఘటన జరిగిందని ఆదివారం ఉదయం ఆరోపించి మధ్యాహ్నం కల్లా ఫ్లేట్ ఫిరాయించారు. ఏ.రంగంపేటలో ఆదివారం మధ్యాహ్నం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమపై దాడికి మోహన్ బాబుకు సంబంధం లేదని సమాచార లోపం వల్లే మోహన్ బాబు పేరు పొరపాటున చెప్పామని ఆయన వివరణ ఇచ్చారు. విద్యానికేతన్ విద్యాసంస్థల మాజీ ఉద్యోగి తమ పైకి దాడికి మనుషులను పురమాయించారని వివరణ ఇచ్చారు. మోహన్ బాబుతో మాకు ఎలాంటి గొడవలు లేవని ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారని. తెలిపారు. ఈ వివరణ ఇస్తున్న సందర్భంలో బోస్ ముఖ్య అనుచరులు కొందరు మా నాయకుడు అయిన మీకే రక్షణ లేకపోతే మా సంగతి ఏమిటన్నా అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. బోస్ వివరణ సమయంలో ఆయనలో ఏదో లోటు కనిపించింది. ఈ సమస్య ఇక్కడితో సద్దుమణిగినట్లే భావించాల్సి ఉంటుంది. అయితే గంటల వ్యవధిలో ఆరోపణలలో తేడా రావటం వెనక ఉన్న మిస్టరీ మిలియన్ డాలర్ల ప్రశ్నే.

ఎస్సీ బాలికల వసతి గృహంలో సీట్ల కొరత

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో గల ఎస్సీ బాలికల వసతి గృహంలో సీట్ల కొరత ఏర్పడింది. ఈ వసతి గృహంలో ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకు సీట్లు కేటాయించవలసి ఉంది. అయితే కొత్తగా ఇంటర్మీడియట్, డిగ్రీ చేరే విద్యార్థులకు ఆ వసతి గృహంలో సీట్లు కేటాయించడానికి ఆ శాఖ అధికారులు నిరాకరిస్తున్నారు. తమ వసతి గృహంలో ఇప్పటికే వంద మందికి పైగా విద్యార్థినులు ఉన్నారని... పరిమితికి మించి చేర్చుకోవడానికి తమకు అనుమతి లేదని అధికారులు చెబుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తమకు వసతి గృహంలో సీటు కేటాయించక పోతే తాము ఎలా చదువుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి గ్రామీణ ప్రాంత పేద విద్యార్థినులకు వసతి గృహంలో సీట్లు కేటాయించవలసి ఉంది.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం ఇరుగుళం గ్రామంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి రోగుల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామ సర్పంచ్ శేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు మావూడూరు మోహన్ పర్యవేక్షణలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న రోగులను చెన్నై కు చెందిన శంకర నేత్రాలయ ఆస్పత్రి వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ శిబిరంలో 64 మందికి కంటి పరీక్షలు చేయగా 26 మంది కంటి ఆపరేషన్ అవసరమని నిర్ధారించి,వీరిని చెన్నై శంకర నేత్రాలయ హాస్పిటల్కు తరలించినట్టు ఈ సందర్భంగా శంకర్ నేత్రాలయ వైద్యులు పేర్కొన్నారు.కాగా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శేఖర్ కుమారుడు జన్వాల్ పుట్టినరోజు పురస్కరించుకొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో హరీష్, అల్ఫన్స్,రాము,మురుగేష్ పలువురు రోగులు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో విశాఖపట్నం మేయరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం విశాఖపట్నం మేయరు హరి వెంకట కుమారి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.

వేముల రజినికి డాక్టరేట్

విశాలాంధ్ర- నాయుడుపేట : నెల్లూరుజిల్లా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నాయుడుపేట పట్టణానికి చెందిన విద్యార్థిని వేముల రజినికి బయో-టెక్నాలజీ విభాగంలో విఎస్ యు డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆమెకు విశ్వవిద్యాలయ బయోటెక్నాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ కిరణ్మయి పర్యవేక్షణలో పరిశోధన చేసి గ్రంధాన్ని సమర్పించారు. ఈసందర్భంగా రజిని తల్లిదండ్రులు వేముల భాస్కర్, సుందరమ్మ, పట్టణ ప్రముఖులు, విద్యావంతులు ఆమెను అభినందించారు.

సన్నాహక సదస్సును జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - గూడూరు : ఈ నెల 19వ తేదీన సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ, అనుబంధ సంఘాల సన్నాహక సభను జయప్రదం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు మంద పెంచలయ్య మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మహనీయుల విగ్రహాల ఎదుట ఎమ్మార్పీఎస్ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మంద రవి మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాదిగ మాట్లాడుతూ 19వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సైదాపురం వస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఉన్నటువంటి మాదిగ పెద్దలు, విద్యార్థులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గొల్లపల్లి సిసింద్రీ మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజులలో వర్గీకరణ చేస్తామని చెప్పి ఇంతవరకు వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసినటువంటి బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మంద రవి మాదిగ మాట్లాడుతూ 19వ తేదీ నిర్వహించనున్న సైదాపురం సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనీషా, విజయలక్ష్మి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం రోటరీ క్లబ్ గూడూర్ వెస్ట్ ఆధ్వర్యంలో గూడూరు డిఎస్ఆర్ కమ్యూనిటీ హాలులో ఇంటర్ ఉత్తీర్ణత సాధించి ఇంజనీరింగ్ కు వెళ్తున్న నిరుపేద విద్యార్థినికి ఆదివారం పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణి దంపతుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా రోటరీ వెస్ట్ ప్రెసిడెంట్ బండి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ మా రోటరీ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన రోటరీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు వాసు గౌడ్, సేగు శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, హరినాథ్ రెడ్డి, ప్రజేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.